| 33. | Sakshi | 16 October 2009 |
|---|---|---|

సాక్షి 24|7
హైదరాబాద్
శుక్రవారం 16-10-2009

## 27 నుంచి ఢిల్లీలో పర్యావరణంపై ఫిలిం ఫెస్టివల్

బంజారాహిల్స్, న్యూస్‌లైన్: పర్యావరణం, వన్యప్రాణులపై అవగాహన కల్పించే చిత్రాలకు ఈ నెల 27 నుంచి 31 వరకు ఢిల్లీలో అవార్డులను ప్రదానం చేయనున్నట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ మేనేజర్ ఇందిర తెలిపారు. గురువారం జూబ్లీహిల్స్ రోడ్డు నెం. 66లోని సీఎంఎస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పర్యావరణంపై ఫిలిం ఫెస్టివల్ జరుగుతుందని, ఈ ఫెస్టివల్‌లో 20 రాష్ట్రాల నుంచి వచ్చిన 106 చిత్రాలను ప్రదర్శిస్తారని చెప్పారు. రాష్ట్రం నుంచి గార్డెన్ డ్రీమ్, ఫ్యూయల్ డ్యూయల్, ఫార్మర్ అండ్ హిజ్ గోట్ చిత్రాలు ఎంపికయ్యాయన్నారు.